## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:19 | శుక్రవారం ఆగస్ట్ 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ శుభాకాంక్షలు

- రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు: సీఎం రేవంత్‌రెడ్డి
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళల కోసం ప్రభుత్వ పథకాల అమలు
- సహోదరత్వమే గొప్ప బంధం: కేసీఆర్
- అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం అజరామరం
- రాఖీ బంధన్ ప్రత్యేక కుటుంబ వేడుక
- సౌభ్రాతృత్వంతోనే వసుదైక కుటుంబ భావన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పథకాలు అమలుచేస్తోందని సీఎం వెల్లడించారు.
రాఖీ నేపథ్యంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాలలో సహోదరత్వం అత్యంత గొప్ప బంధం అని పేర్కొన్నారు. అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల అనుబంధం అజరామరం అని తెలిపారు. రాఖీ బంధన్ భారత కుటుంబ జీవనంలో ప్రత్యేక సంప్రదాయ వేడుక అని చెప్పారు. ప్రజలంతా సౌభ్రాతృత్వంతో జీవించడంతోనే వసుదైక కుటుంబ భావన పరిఢవిల్లుతుందన్నారు.



## నేపాల్ వరదలు.. ఏపీ యాత్రికుల ఆచూకీపై మంత్రి లోకేశ్ సమీక్ష

- నేపాల్ వరదల్లో ఏపీ యాత్రికులు చిక్కుకున్నారు
- మొత్తం 7 మంది యాత్రికులు గల్లంతు/చిక్కుకున్నారు
- 4 మంది సురక్షితం
- మరో 3 మంది ఆచూకీ లభ్యం కాలేదు
- గల్లంతైన వారిలో బాల సుబ్రహ్మణ్యం, శశికుమార్, రాజ్యలక్ష్మి
- ఆచూకీ కోసం కేంద్రంతో సంప్రదింపులు
- సురక్షిత యాత్రికుల తరలింపునకు చర్యలు

అమరావతి: నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమ సమాచారంపై మంత్రి నారా లోకేశ్ (ఛీుతీుు ాశీనివంష్త్ర)సమీక్షించారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఏపీ యాత్రికుల పరిస్థితిపై ఆరా తీయగా.. నలుగురు సురక్షితంగా ఉన్నారని, మరో ముగ్గురి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు లోకేశ్‌కు వివరించారు. కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, ఈషా ఫౌండేషన్ గ్రూప్‌నకు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మి ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. గల్లంతైన ముగ్గురి ఆచూకీ వీలైనంత త్వరగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని లోకేశ్ ఆదేశించారు.
చైనాలోని గైరోంగ్ ఎంబసీ వద్ద ఈషా ఫౌండేషన్ సభ్యుడు శశికుమార్ చివరిసారిగా కనిపించినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న కర్నూలు జిల్లాకు చెందిన భాస్కరశాస్త్రితో పాటు మరో ముగ్గురు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.



## జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి..

### తెలంగాణలో మరో నీతి: హరీశ్‌రావు



- పాలిటెక్నిక్ విద్యార్థులపై ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోంది
- 97 జీవోను రద్దు చేయాలి: హరీశ్‌రావు
- విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- తెలంగాణ విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా?
- కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి
- హనుమకొండలో టీఎన్జీవోల ధర్నాకు మద్దతు
- ధర్నా నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్ట్

హనుమకొండ: పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. హనుమకొండలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆయనను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 97 జీవోను రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థుల ఉద్యమాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. జెన్‌జీ ఉద్యమాలపై కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఏంటని దుయ్యబట్టారు. అంతకుముందు హనుమకొండలోని కలెక్టరేట్ వద్ద టీఎన్జీవోలు నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని మద్దతు తెలిపారు.







## కొయ్యూరు మండలానికి చెందిన విద్యార్థి జీకే విధి ఏకలవ్య పాఠశాలలో మలేరియా తో మృతి...

### ఆసుపత్రికి తరలిస్తుండగా విద్యార్థి తుదిశ్వాస...

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 27**



అల్లూరి జిల్లా జీకేవీధి మండలం లో ఏకలవ్య పాఠశాల విద్యార్థి ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది అయితే విద్యార్థి కొయ్యూరు మండలం లో తాటిమానుపాలెం గ్రామానికి చెందిన దినేష్ అయితే గూడెం ఏకలవ్యలో 7.వ తరగతి చదువుతున్నాడు. బుధవారం నుండి జ్వరం రావడంతో పాఠశాల వైద్య సిబ్బంది జీకేవీధి ఆస్పత్రికి తీసుకువెళ్లారు. గురువారం జ్వరం ఎక్కువ కావడం తో చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా ఊపిరి అందక ఇబ్బంది పడినట్లు, చింతపల్లి ఆస్పత్రికి సిబ్బంది తెలిపారు అయితే ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయింది అని ప్రిన్సిపల్ రమణారావు విద్యార్థిని మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు..

## హైస్కూల్ మరియు కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి కాంపిటీషన్స్

**కాకతీయ న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 27;**



రామకృష్ణ మిషన్ రాజమండ్రి వారి యొక్క ఆధ్వర్యంలో మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి సౌజన్యంతో ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా స్వామి వివేకానంద స్ఫూర్తితో హైస్కూల్ మరియు కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నైతిక ,ఆధ్యాత్మి విలువలు పెంపొందించేందుకు "వివేకానంద ఫర్ యూత్" అనే ఇంగ్లీషు పుస్తకం ఆధారంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. 2026 ఆగస్టు 30వ తేదీలోపు తమ స్కూల్స్, కాలేజీల ప్రిన్సిపాల్ కు పరీక్ష ఫీజు 15 రూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోనగలరని తెలిపారు. పరీక్షల్లో పాల్గొన్న ప్రతి పదిమంది విద్యార్థులకు ఒక బహుమతి తప్పనిసరిగా ఉంటుందని గోవిందరెడ్డి తెలిపారు. మరిన్ని వివరములకు శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి సెల్ నెంబర్ 944000 6813 మరియు 9346162835 లను సంప్రదించగలరు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం కలదు.

మెట్టు గోవిందరెడ్డి,
శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు.

## విద్యార్థినులకు శానిటైజేషన్ ప్రొడక్ట్స్ పంపిణీ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 27**



అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని శానిటైజేషన్‌కు సంబంధించిన పది రకాల ఉత్పత్తులను పంపిణీ చేశారు. ఇన్ఫోసిస్ సంస్థ సహకారంతో విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా నవనిర్మాణ సమితి ప్రతినిధులు కె. రవికుమార్, వి.వి.ఎస్.ఎస్.ఎస్. కుమార్ మాట్లాడుతూ విద్యార్థినుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థినులకు శానిటైజేషన్ ఉత్పత్తుల పంపిణీ మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు బోండ్ల శేఖర్‌తో పాటు ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 27/ జనసముద్రం న్యూస్ :**



స్థానిక మండల రేషన్ డీలర్ అసోసియేషన్ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరింది. గత నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబద్ధతతో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రస్తుత విధానాల వల్ల తీవ్ర నష్టపోతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ, స్థానిక ఎమ్మార్వోకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న కేవలం 1రూపాయి కమిషన్‌తో షాపు అద్దె, కరెంట్ బిల్లు, రవాణా, హమాలీ ఖర్చులు పోను నెలకు 3 వేల రూపాయలు నుండి 5వేల రూపాయలు కూడా మిగలడం లేదని, బియ్యంపై కమిషన్‌ను 3 రూపాయలకు పెంచి, ప్రతినెల సకాలంలో విడుదల చేయాలని కోరారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్దే బస్తాలను తూకం వేసి స్కాన్ చేసి డివైజ్‌లకు పంపాలి. ప్రతి బస్తాను కాటాపై పెట్టి స్కాన్ చేయడం మహిళలు, వికలాంగులు, 65 ఏళ్లు పైబడిన డీలర్లకు ఇబ్బందిగా మారిందని,65 ఏళ్లు పైబడిన వారికి ఉచితంగా చేరవేస్తున్న డోర్ డెలివరీకి కనీస రవాణా చార్జీలు చెల్లించాలని, క్యూఆర్ కోడ్ విధానం కోసం డీలర్లకు స్మార్ట్ ఫోన్లు అందించాలని, అందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డీలర్లపై అనవసరమైన ఒత్తిళ్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ వాకిపల్లి సూరిబాబు, కె. చంద్రశేఖర్, వి. సీతాదేవి, కె. నాగమణి, ఎం. ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా 5,000 ప్రత్యేక బస్సులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టీజీఎస్ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు -

**■మంత్రి పొన్నం ప్రభాకర్**



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 27 గురువారం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం 5,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆగస్టు 26న మిలాద్-ఉన్-నబీ, ఆగస్టు 28న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 30న ఆదివారం సెలవు రావడంతో పండుగకు ముందే ప్రయాణికుల రద్దీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. అలాగే తిరుగు ప్రయాణాల రద్దీ ఆగస్టు 30 ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆగస్టు 31 సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు.గత ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా 4,760 ప్రత్యేక బస్సులను నడిపించగా, ఈ ఏడాది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 240 బస్సులను అదనంగా పెంచి మొత్తం 5,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.గత ఏడాది ప్రత్యేక బస్సుల ద్వారా సుమారు 3.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించగా, అందులో 2.51 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి కూడా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ ఉన్న ప్రాంతాలకు అదనపు బస్సులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.రాఖీ పౌర్ణమి, తిరుగు ప్రయాణాల రద్దీ నేపథ్యంలో అవసరమైన చోట అదనపు బస్సులను నడపడంతో పాటు ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారుమహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. పండుగ రద్దీ సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు సమష్టిగా, ఓర్పుతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

## చీఏ - 65 హైదరాబాద్ - విజయవాడ రహదారి 17 బ్లాక్ స్పాట్స్ పై ఓవర్లు అతి త్వరలో పూర్తి చేయాలి

**చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలి**

**మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలి..సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలి**

**నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి**

**6ం2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశాం**

**తెలంగాణ రాష్ట్ర అభివృద్దే మా ధ్యేయం..మాకు ఎలాంటి బేషజాలు లేవు**

**రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తాం**

**చీఏ 65 విస్తరణ పనులతో పాటు ఇతర చీనాౕ× ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతా**

**- సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి**



హైదరాబాద్ - విజయవాడ రహదారి పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో గురువారం రోడ్లు భవనాల శాఖ పరిధిలోని పలు రోడ్లు, చీఏ ప్రాజెక్ట్స్ పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు.హైదరాబాద్ - విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లు,హై మాస్క్ లైట్స్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు నిర్మాణ చివరి దశలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.పెద్దకాపర్తి ఫ్లై ఓవర్ ఇప్పటికే ట్రాఫిక్ అనుమతిస్తుండగా,సూర్యాపేట ఈనాడు ఆఫీస్ వద్ద ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అనుమతికి సిద్ధంగా ఉందన్నారు.

చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలనీ,మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఆ ఫ్లై ఓవర్ల నుండి ఈ సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలని అధికారులకు తేల్చి చెప్పారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై,కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి..చీనాౕ× అధికారులకు పలు సూచనలు చేశారు. మూగ జీవులు రహదారిపైకి రాకుండా రెయిలింగ్ తో పాటు,రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే ఈ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలన్నారు.6ం2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్దే తమ ధ్యేయమని,అందుకోసం తమకు ఎలాంటి బేషజాలు లేవు అని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశారన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరొక్కసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలుస్తాం..అవసరమైతే ప్రధాన మంత్రిని కలుస్తామన్నారు.చీఏ 65 విస్తరణ పనులతో పాటు,బుల్లెట్ ట్రైన్స్,ఇతర చీనాౕ× ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.సమీక్షలో ఆర్ అండ్ బి ఈఎన్సి లింగారెడ్డి,సి.ఈ లు వసంత్ నాయక్,ధర్మారెడ్డి, పలువురు చీఏ అధికారులు ఉన్నారు.



# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం,

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 27,**

భట్టి ఇలాకాలో బాధలు పడుతున్న రోగులు, సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న దావా ఖానా,పి హెచ్ సి లకు గత మూడేళ్ల నుండి నిధులు కొరత, ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,సిపిఎం పార్టీ బృందం సర్వే, 30 పడకల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు లేక సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రశీ అనారోగ్యంతో కునారిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బాగు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఎరుపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించగా సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతరం రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యాధికారి ప్రశాంత్ ను కలిసి సిబ్బంది కొరత హాస్పిటల్ లో గల సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎంబిబిఎస్ జనరల్ డాక్టర్ లు 24 గంటలు మూడు షిఫ్టు ల వారీగా డ్యూటీలో విధులు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 31 గ్రామపంచాయతీలు 50వేల పైచిలుకు జనాభా కలిగిన అతి పెద్ద మండలానికి ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు. ఆంధ్రాకు సరిహద్దు అయిన గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు.

ఐదుగురు డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు వైద్యులు మాత్రమే సేవలు అందిస్తున్నారని ప్రజా వైద్యం కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్,లాబ్ టెక్నీషియన్స్,స్టాఫ్ నర్సులు,హెడ్ నర్సులు, హెల్త్




అసిస్టెంట్స్, ఎం ఎల్ హెచ్ పి లు గణనీయంగా సిబ్బంది కొరత ఉందని వీరు కూడా డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారన్నారు.మండల వ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా 9 మంది ఏఎన్ఎం లకు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండలంలో 9 సెకండ్ ఏఎన్ఎం లను నియమించకపోవడంతో భట్టి ఇలాకాలో రోగులకు సరైన వైద్యం అందక వైద్య సిబ్బంది లేక విజయవాడ ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు సంపాదించిన సగం ధనాన్ని వ్యయం చేస్తున్నారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రిగా ఉండి తన నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్లు ఇతర సిబ్బందిని హాస్పటల్ కు కావలసిన పరికరాలను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భట్టి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి సిబ్బందిని భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేశారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకి పంపి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగులకు కావాల్సిన మందులను అందించలేకపోతున్నారని ఇన్సులిన్ కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రైవేట్ మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తుందని రోగులు తెలియజేసినట్లు చెప్పారు.

రోగుల వ్యాధుల నిర్ధారణ పరిచే రక్త పరీక్ష పరికరాలు లేబోరేటరీ లేక,ఇక్కడి నుండి రక్త నమూనాల ను జిల్లా ఆసుపత్రి కు పంపిస్తే జిల్లా ఆస్పటల్ నుండి రక్త నమూనాల డేటాను సరైన సమయంలో పంపించకుండా రోగుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని దుయ్యబట్టారు. దీని వలన రోగులు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారని ఆవేదన చెందారు.30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్నాక తాత్కాలికంగా ఆయుష్మాన్ భవనంలోకి మార్చి మండల ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని.పాత బిల్డింగ్ లో ఉన్నా ఇక్యుమెంట్స్ పరికరాలను ఉన్న సిబ్బందికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఆ పరికరాలను ఉపయోగించుకోలేక పోతున్నారని వెంటనే హ్యాండ్ వర్క్ చేసి ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా కోత పెట్టారని,అట్టి ఖర్చులను వైద్యాధికారుల సొంత డబ్బులు పెడుతున్నారని విమర్శించారు.

ఆసుపత్రి చుట్టు పరిశుభ్రత దయానికంగా ఉందనన్నారు. సమస్యల వలయంగా మారిన హాస్పిటలను అనారోగ్యంతో కునారిల్లుతున్న దవాఖానాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాగు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌర్రాజు రాములు,షేక్ లలా సాహెబ్,దూదిగం బసవయ్య,నా గులవంచ వెంకట రామయ్య,బేతి శ్రీనివాసరావు,షేక్ మదార్ సాహెబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో అభివృద్ధి పనులా.. ప్రజలకు నరకయాతనా?

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 27**

స్వర్ణ బార్ పక్కన రహదారి దుస్థితికి ఎవరు బాధ్యులు?

"మధిరలోనే ఉన్నారా కౌన్సిలర్ బనావత్ రమణ నాయక్, చైర్‌పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్?"

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో, స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అండర్‌డ్రైనేజీ, ఇతర నిర్మాణ పనుల పేరుతో రహదారులను తవ్వి వదిలేయడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాము పరిశీలించిన స్వర్ణ బార్ పక్కన ఉన్న రహదారి దుస్థితికి సంబంధించిన ఫోటోలను మీడియాకు విడుదల చేశారు

రెండేళ్లుగా అండర్‌డ్రైనేజీ పనులు… ఇంకా ఎప్పుడు పూర్తవుతాయి

రెండేళ్లుగా అండర్‌డ్రైనేజీ పనులు కొనసాగుతున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.

పనులు ఎప్పుడు పూర్తవుతాయి? ప్రజలకు ఈ కష్టాల నుంచి ఎప్పుడు విముక్తి కల్పిస్తారు?" అని నిలదీశారు.

కౌన్సిలర్ రమణ నాయక్ గారు.. మీ వార్డులో ప్రజల పరిస్థితి కనిపించడం లేదా?

2వ వార్డు కౌన్సిలర్ రమణ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ శామ్యూల్ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలి." అని వారు డిమాండ్ చేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకోలేకపోతే పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారు? చేతకాకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలి." అని వారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.లి

ప్రజలు కిందపడితే.. ప్రాణనష్టం జరిగితే ఎవరిది బాధ్యత?"

మధిర మున్సిపాలిటీలో ఈ నిర్మాణ పనుల కారణంగా ఎక్కడైనా ఎవరైనా కిందపడి ప్రమాదానికి గురైతే, లేదా దురదృష్టవశాత్తు ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు.

ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రమాదకరంగా ఉన్న రహదారుల వద్ద వెంటనే రక్షణ చర్యలు చేపట్టి, తవ్విన ప్రాంతాలను సురక్షితంగా ఉంచాలని డిమాండ్ చేశారు.

పనులు పూర్తయ్యే వరకు హౌస్ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయాలి!

అండర్‌డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులు పూర్తయ్యే వరకు మున్సిపాలిటీలో హౌస్ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు.

"ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పన్నులు మాత్రం ఎలా వసూలు చేస్తారు?" అని ప్రశ్నించారు.

భట్టి గారు ఏదో చేస్తారు అనుకుంటే.. మధిర ఇలా అవుతుందని అనుకోలేదు!

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు మధిరను అభివృద్ధి చేస్తారని ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. కానీ అభివృద్ధి పనుల పేరుతో ప్రజలు ఇంతకాలం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం." అని అన్నారు.

పనుల్లో జాప్యం, నాణ్యత, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

స్పందించకపోతే భట్టి విక్రమార్క గారి క్యాంపు కార్యాలయం వద్ద నిరసన!"

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో భట్టి విక్రమార్క గారి క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తాం." అని మాజీ కౌన్సిలర్ ఇక్బాల్, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆళ్ల నాగబాబు మీడియాకు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు

2వ వార్డులో స్వర్ణ బార్ పక్కన రహదారిని వెంటనే పునరుద్ధరించాలి.

రెండేళ్లుగా కొనసాగుతున్న అండర్‌డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి.

తవ్విన రహదారుల వద్ద ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి.

అండర్‌గ్రౌండ్ కరెంట్ పనులను పూర్తి చేయాలి.

పనుల జాప్యంపై సమీక్ష నిర్వహించి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.

ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

బాధ్యత నిర్వర్తించలేని ప్రజాప్రతినిధులు, అధికారులు పదవుల్లో కొనసాగకుండా బాధ్యత వహించాలి.

మాజీ కౌన్సిలర్ ఇక్బాల్

ఆళ్ల నాగబాబు, 9వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి

# చెట్లే మనకు రక్ష.. రాఖీ కట్టి అల్టిట్యూడ్ విద్యార్థుల అవగాహన

- **సోదరభావంతో పాటు పర్యావరణ పరిరక్షణ : కార్తీక్ రావ్**

**ఎల్కతుర్తి, ఆగస్టు 27:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటారు. "నాకు నువ్వు రక్ష.. నీకు నేను రక్ష.. మనం ఇద్దరం దేశానికి రక్ష" అనే సందేశాన్ని అందించారు.అనంతరం పాఠశాల ఆవరణలోని చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. చెట్లు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు తెలిపారు. చెట్లను కాపాడటం



అంటే భవిష్యత్ తరాలను కాపాడటమేనని పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. రాఖీ పండుగను ప్రకృతి పరిరక్షణతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారని అన్నారు.చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతా భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో



ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతితో పాటు ఉపాధ్యాయులు అంబాల లావణ్య, సరిత, ఆశా బేగం, సుమలత, లలిత, మమత, కవిత, గీత, నవ్య, స్వప్న, మౌనిక, రచన, భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహంతో వేడుకలు సందడిగా సాగాయి.

# ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే పై భద్రాచలం రంగ నాయకులగుట్ట పై ఉన్నఅంగన్వాడి

- **స్కూల్వద్ద గురువారంజరిగిన వార్డు సభ.**
- **ఓటర్ లిస్టులో నమోదైన తమ ఓటు వివరములు చూసుకుంటున్న వార్డు ప్రజలు.**

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం రంగనాయకుల గుట్ట ప్రాంతంలో ఉన్న అంగన్వాడి స్కూల్లో ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే పై



నిర్వహించిన వార్డు సభలో ఆ ప్రాంత ప్రజలు

గురువారం అంగన్వాడి స్కూల్ వద్దకు వచ్చి సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ లిస్టులో నూతనంగా నమోదైన తమ ఓట్లు అక్షర పొరపాట్లు లేకుండా నమోదైనవా లేదా అని నూతన ఓటర్ లిస్టులోతమ వివరములు పరిశీలించుకుంటున్నారు.నూతన ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కాని వారు తమకు వచ్చిన నోటీసులను బి ఎల్ ఓలకు చూపిస్తూ ఓటర్ లిస్టులో తమ పేర్లు నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులను కోరు ఉన్నారు.ఈ సందర్భంగా వార్డు సభలో చేపడుతున్న ాx= ప్రక్రియ, ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత ఫాంల ద్వారా ఈనెల 29వ తేదీ సబ్ కలెక్టర్ ఆఫీస్ ద్వారా సవరణలు చేసుకోవాలని ఈ వార్డు బి ఎల్ ఓ అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి తెలియజేశారు.

## రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ,ఆగష్టు,28(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలోని చేర్యాల్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసలు ముఖ్య అతిధిగా హాజరయ్యారు, పాఠశాల విద్యార్థులను తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీటు తినిపించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసలు మాట్లాడుతు తోబుట్టువుల అనురాగానికి,సోదరభావానికి రక్షాబంధన్ పత్రిక అని తెలిపారు,సంప్రదాయాలు మరియు ఒకరికొకరు తోడుగా ఉండాలని భావనను పెంపొందించడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,కేశమోని జంగయ్య,అల్లే సందీపు, ఉపాధ్యాయురాలు గీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కక్ష సాధింపు రాజకీయాలను సహించం: రజక సంఘం

**రాజకీయ కక్షతోనే అట్రాసిటీ కేసు : రజక సంఘం ఆరోపణ**



**ఎల్కతుర్తి, ఆగస్టు 27(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రజక కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడాన్ని ఎల్కతుర్తి మండల రజక సంఘం తీవ్రంగా ఖండించింది. గురువారం ఎల్కతుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ, ముప్పు మహేందర్ కుటుంబం రాజకీయంగా ఎదగడాన్ని ఓర్వలేక కొందరు రాజకీయ కక్షతో కేసు పెట్టించారని ఆరోపించారు.మహేందర్ భార్య సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ రాజకీయాల్లో ముందుకు రావడాన్ని జీర్ణించుకోలేక ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.రజక కుటుంబానికి అన్యాయం జరిగితే మండలవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో మండల రజక సంఘం అధ్యక్షుడు తంగళ్లపల్లి రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి బోనగిరి కుమారస్వామి, కుల పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**వెల్లి విరిసిన సోదర భావం, ఆప్యాయత**

**వెల్దండ,ఆగస్టు,28(జనసముద్రం న్యూస్)**






వెల్దండ మండల కేంద్రంలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాలలో ప్రిన్సిపల్ కే జార్జ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నా చెల్లెలు మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆహ్లాదకరమైన ఈ వాతావరణం లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు సుమారుగా 380 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, పీటర్, ఆనంద్ మరియు ఉపాధ్యాయురాలు రాణి, ప్రేమలత, స్వాతి శశిరేఖ,సాయి ప్రసన్న, శోభ, సంధ్య, సునీత, రూపవతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమరభేరి..

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు ......
- టి జి ఇ జె ఎ సి.. జగిత్యాల జిల్లా ......

జగిత్యాల జిల్లా (జనసముద్రం న్యూస్)





జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టి జి ఈ జె ఎ సి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల సూచనల మేరకు టి జి ఇ జె ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు గార్ల ఆధ్వర్యం లో ఈరోజు మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఆ మేనిఫెస్టో ని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా శోచనీయమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి కి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ప్రకటించకపోవడం దాని అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో కూడా 6 డిఏ లు పెండింగ్లో లేవు కానీ మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమైన విషయమని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు. పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండడం వల్ల పెన్షనర్ అవస్థలు ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని వాళ్ళు ప్రభుత్వంలో భాగస్వామ్యమని ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేశారని ఆ సేవను గుర్తించి వెంటనే పదివేల కోట్ల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయక ఆ మేనిఫెస్టో ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు. ఈ మహా ధర్నా లో టీజీ జెఎసి కో చైర్మన్లు ఎండి. వకీల్, ఊకంటి అమరేందర్ రెడ్డి, బోయినపల్లి ఆనంద రావు, భైరం హరికిరణ్, తుంగూరి సురేష్, హరి అశోక్ కుమార్, కారబూజ రవీందర్, రవీందర్ రెడ్డి, గవర్ధన్, గంగారాజం, అత్తినేని శ్రీనివాస్, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, శివరామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, బోగ రమేష్, రాంచంద్రం, కొలిచాల రవీందర్, వేల్పుల స్వామి, నునవత్ రాజు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హన్మంత రెడ్డి, మధుకర్, సునీత్, హరి ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, గణేష్, రాములు, వంశీదర్ రెడ్డి, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీలత, దివ్య, రుక్మిణి, పద్మావతి, ముజాహిద్ ఖాన్, ఆనంద్, రాజ్ కుమార్, వెంకట రమణ, రవి, గంగా జామున, సురేఖ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, విజయ, భవాని, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనిధి, మధుకర్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, 2026:

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాధవరం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 28



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ,డివిజన్ అధ్యక్షులు సెక్రటరీలతో గురువారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ప్రజలకున్న సందేహాలు నివృత్తి చేస్తూ.. ఓట్లు గల్లంతయినవారివి తిరిగి చేర్చే విధంగా చూడాలని ..ఓటు ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక హక్కు అని ..వారికి అందుబాటులో ఉండి సరైన దిశా నిర్దేశం చేయాలని సూచించారు.. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యంగా 22ఏ లో వారి ఆస్తులు చేర్చిన యెడల వారికి ధైర్యం చెప్పి ..వారికి అండగా నిలుస్తూ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకునే విధంగా తగిన సూచనలు చేయాలని ..ఈ నిరంకుశ ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు తెలియ చెప్పాలని.. కేవలం ప్రభుత్వ భూములను చేర్చే నిబంధనలో ప్రజల ప్రైవేట్ ఆస్తిని ఏ విధంగా చేర్చారో.. డబ్బులు ప్రజల నుంచి దండుకునే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కుట్రపూరితంగా తెలిసే ఇదంతా చేసిందనే విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన అన్నారు.. ప్రజలు ఎంత గందరగోళం పడుతున్నా సరే కనీసం మానవతా దృక్పథంతో కూడా లేకుండా ఇప్పటివరకు ఒక ధైర్యాన్ని ఇచ్చే సాహసం కూడా ప్రభుత్వం చేయలేకపోతుందంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఎంతటి ప్రేమ ఉందో అర్థమవుతుందని.. ఇప్పటికైనా ప్రభుత్వం తెలుసుకుని ఈ 22ఏ నిబంధనలు తొలగించి యధాస్థితికి చేర్చాలని కోరారు ..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు , సబీహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబు రావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగా రావు , డివిజన్ అధ్యక్షులు సెక్రటరీలు పాల్గొన్నారు..

## బిల్లింగ్ పూర్తి చేయాలి.. సమస్యలు పరిష్కరించి బకాయిలు వసూలు చేయాలి:జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

- ప్రయారిటీ బకాయిదారులపై ప్రత్యేక దృష్టి
- ఒక్కో మేనేజర్‌కు 10 జాబీలు.. మూడు రోజుల్లో పురోగతిపై సమీక్ష
- దీర్ఘకాల బకాయిదారులను అధికారులే వ్యక్తిగతంగా సంప్రదించాలి
- రెవెన్యూ వివాదాల పరిష్కారానికి సర్కిల్ స్థాయిలో కమిటీ
- AI ఆధారిత రెవెన్యూ డ్యాష్‌బోర్డ్‌తో బకాయిల వసూళ్లకు మరింత బలం




జలమండలి పరిధిలో వంద శాతం బిల్లింగ్ పూర్తి చేయడంతో పాటు దీర్ఘకాలిక బకాయిల వసూలు , బిల్లింగ్ వివాదాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి గురువారం రెవెన్యూ పనితీరుపై ఈడీలు, డైరెక్టర్లు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.జోన్, సర్కిల్, డివిజన్ వారీగా అన్‌బిల్డ్, అన్‌పెయిడ్ జాబీలు, డిమాండ్, కలెక్షన్ వివరాలను ప్రత్యేక రెవెన్యూ డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిశీలించారు. ఏళ్ల తరబడి బకాయిలు ఉన్నప్పటికీ కొన్ని కనెక్షన్లకు నీటి సరఫరా కొనసాగుతుండటంపై ఎండీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి జాబీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మీటర్, బిల్లింగ్ లేదా ఇతర సమస్యలను పరిష్కరించి బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే బకాయిలు ఉన్నాయనే కారణంతో విచక్షణారహితంగా కనెక్షన్లు తొలగించడం సరైన పరిష్కారం కాదన్నారు. అధిక డిస్‌కనెక్షన్ల వల్ల డిస్ప్యూట్లు పెరిగి, చివరకు రెవెన్యూ వసూళ్లపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల వినియోగదారుడి సమస్యను గుర్తించి, పరిష్కరించి, రావాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.దీర్ఘకాలిక బకాయిల విషయంలో అధికారులే ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని ఆదేశించారు. ఐదేళ్లకు పైగా బకాయి ఉంటే జీఎం, ఏడాదికి పైగా ఉంటే డీజీఎం, ఆరు నెలలకు పైగా ఉంటే సంబంధిత మేనేజర్ స్వయంగా వినియోగదారులను సంప్రదించాలని సూచించారు. బిల్లింగ్, మీటర్ లేదా ఇతర వివాదాలు ఉంటే వాటిని పరిష్కరించి వసూళ్లకు చర్యలు తీసుకోవాలన్నారు.వీటితోపాటు హై ప్రయారిటీ బకాయిదారులను గుర్తించి ఒక్కో మేనేజర్‌కు 10 జాబీల చొప్పున అప్పగించాలని, వాటిని పరిష్కరించిన తర్వాత మరో 10 జాబీలు ఇవ్వాలని సూచించారు. మూడు రోజుల తర్వాత పురోగతిని తిరిగి సమీక్షిస్తామని తెలిపారు. టాప్-10, టాప్-100 బకాయిదారుల జాబితాలను రూపొందించి క్షేత్రస్థాయి సిబ్బందికి అందించి నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు.బల్క్ కనెక్షన్లు, మీటర్లు లేకపోవడం, పాత బిల్లులు తదితర కారణాలతో పెండింగ్‌లో ఉన్న డిస్ప్యూట్ల పరిష్కారానికి సర్కిల్ స్థాయిలో 4--5 మంది అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ వారానికి ఒక రోజు సమావేశమై కనీసం 10--15 డిస్ప్యూట్లను పరిశీలించి పరిష్కరించేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలన్నారు.అదేవిధంగా డాకెట్ యావరేజ్ బిల్లింగ్‌లో ఉన్న వ్యత్యాసాలను 15 రోజుల పాటు అధ్యయనం చేసి విశ్లేషణాత్మక నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ సమీక్షలను కేవలం బిల్లింగ్, వసూళ్లకే పరిమితం చేయకుండా నీటి సరఫరా, పనుల పురోగతి, సేవా ఫిర్యాదులు, రెవెన్యూ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించాలని సూచించారు. ప్రతి స్థాయిలో అధికారులకు స్పష్టమైన బాధ్యత ఉండాలని, డేటా ఆధారంగా రోజువారీ పనితీరును పర్యవేక్షిస్తూ బిల్లింగ్, డిస్ప్యూట్ల పరిష్కారం, బకాయిల వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధించాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.

### AI డ్యాష్‌బోర్డ్‌తో మరింత సమర్థవంతంగా రెవెన్యూ వసూళ్లు: జేఎండీ మయాంక్ మిట్టల్

అధునాతన కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానంతో రూపొందిస్తున్న రెవెన్యూ డ్యాష్‌బోర్డ్ ద్వారా బిల్లింగ్, బకాయిలు, కలెక్షన్లు, వివాదాల, హై ప్రయారిటీ జాబీలను వేగంగా గుర్తించేందుకు వీలవుతుందని తెలిపారు. జోన్ నుంచి వ్యక్తిగత జాబీ వరకు అవసరమైన సమాచారాన్ని విశ్లేషించి, ఎక్కడ బిల్లింగ్ పెండింగ్‌లో ఉంది, ఎక్కడ వసూళ్లు తక్కువగా ఉన్నాయి, ఏ కనెక్షన్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలనే అంశాలను గుర్తించేందుకు ఈ డ్యాష్‌బోర్డ్ దోహదపడుతుందన్నారు. తద్వారా అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి, బకాయిల వసూళ్లను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఏఐ ఆధారిత ఈ డ్యాష్‌బోర్డ్‌ను రానున్న రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జేఎండీ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో రీజనల్ డైరెక్టర్లు పంకజ, సామ్రాట్ అశోక్, సంతోష్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, వాసా సత్యనారాయణ, ప్రభు, రెవెన్యూ డైరెక్టర్ కిరణ్ కుమార్, సీజీఎంలు, జీజీఎంలు, రెవెన్యూ, ఐటీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, 2026:



జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి, లక్సెట్టిపేట మండలం చందారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన గ్రామసభలలో ఆయా మండలాల తహసిల్దార్లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచి, అందులో గుర్తించిన అనామలీస్ ఓటర్ల వివరాలను గ్రామసభలో చదివి వినిపించాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎ.ఎస్.డి. (గైర్హాజరు, శాశ్వతంగా మారినవారు, మరణించిన) ఓటర్లకు సంబంధించి నోటీసులను నిబంధనల ప్రకారం జారీ చేసి, తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ముసాయిదా ఓటర్ జాబితా పై గ్రామసభ,






జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27,2026:

ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భీమారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎల్. రజిత అన్నారు, గురువారం రోజున భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు పోలింగ్ బూత్ లలో తొలగించిన ఓటర్లు, ముసాయిదా ఓటర్ జాబితా, నోటీసులు జారి వంటి అంశాలపై చర్చించినట్లు, ముఖ్యంగా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్, డెత్ ఓటర్ల వివరాలను బిఎల్వోలు బహిరంగంగా ప్రజలకు చదివి వినిపించినట్లు, ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చేర్పని దరఖాస్తుల వివరాలను గుర్తించి వాటిని పరిశీలించనున్నట్లు , కొత్త ఓటర్ల నమోదుపై మాట్లాడుతూ అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్ల వయసు పూర్తయ్యే భారతీయ, పౌరులు, తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫామ్-6, డిక్లరేషన్ ఫామ్, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పు మల్ల విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ పోడేటి రవి, రాజ్ కుమార్, కొత్త సత్తిరెడ్డి, బి ఎల్ వో లు, ప్రజలు, పాల్గొన్నారు

## రక్షాబంధనం రాఖీ మరియు యజ్ఞోపవీత పౌర్ణమి శుభాకాంక్షలు.

జన సముద్రంన్యూస్ ఆగస్టు 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.




మన భారతీయ సాంప్రదాయంలో అనేక పండుగలను ఆచరిస్తుంటాము. ఈ పండుగలలో శ్రావణ మాసంలో వచ్చే శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం ముఖ్యంగా వరలక్ష్మి వ్రతం మొదలైన పండుగలను భక్తి ప్ర పత్తులతో నిర్వహించుకోవటం అనాదిగా వస్తున్న మన సనాతన సాంప్రదాయం. శ్రావణ మాసంలో ముఖ్యంగా శ్రావణ పౌర్ణమి నాడు మహిళామూర్తుల రక్షణ కోసం ఆడపడుచుల సౌభాగ్యం కోసం సోదరీమణులు తమ సోదరులకు
రక్షాబంధనం కట్టుట సోదరుల శుభాశీస్సులు పొందుట భారతీయ
పురాతన సనాతన సాంప్రదాయంగా రాఖీ పౌర్ణమి పండుగ ఏటేటా అత్యధికంగా విస్తరిస్తూ ఉన్నది. మరీ ముఖ్యంగా ఈ పండుగనాడు నూతన యజ్ఞోపవీతం ధరించుట తద్వారా గాయత్రీ మాత శుభాశీస్సులు అందుకొనుట మన భారతీయ సనాతన సాంప్రదాయంలో విశేష ప్రాధాన్యత పొందుతున్నది.

ఈసందర్భంగా భారతీయులకు, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు రాఖీ ఀ యజ్ఞోపవీత (దంజాల) పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ తెలియజేశారు. సర్వేజనా సుఖినోభవంతు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, 2026:**

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 49 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 103 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా 30 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల



వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 95 లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఏ.సీ.పీ.లు మంచిర్యాల, ఆర్ ప్రకాష్, బెల్లంపల్లి, రవికుమార్, జైపూర్, ఆరే వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన టిఆర్ జిఎస్ బృందం..

**•అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని వినతి..**

**మిర్యాలగూడ పట్టణం.ఆగస్టు 27.(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వర్మ మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన సందర్భంగా అతనిని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దిరావత్ రవి నాయక్ మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు,అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందినటువంటి అర్హులైన వికలాంగులకు మూడు చక్రాల ఎలక్ట్రికల్ వాహనాలతో పాటు వారికి కావలసినటువంటి ఇతర సదుపాయాన్ని కల్పించడంలో గత మూడు సంవత్సరాల నుండి విశేషమైన కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి పేర్కొన్నారు,అలాగే వీరయ్య



వర్మ సేవలు తెలంగాణ రాష్ట్ర వికలాంగ ప్రజలకు మరింత అవసరమని రానున్న రోజుల్లో తెలంగాణలోని ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కేంద్రం నుంచి రావాల్సినటువంటి వాటానిధులను సమర్ధవంతంగా రాష్ట్రానికి తీసుకువచ్చి దివ్యాంగ ప్రజలకు అండదండలుగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్ మరియు బాలునాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 27, 2026:**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి : కాలసాని సంజయ్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25**

యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి కాలసాని సంజయ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలం, బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా కాలసాని సంజయ్ రెడ్డి మాట్లాడుతూ దేశం, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత రాజకీయాలపై అవగాహన కీలక పెంచుకుని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రావాలని సూచించారు. రాజకీయాల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను





ప్రోత్సహిస్తూ వారికి నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో యువతను మరింతగా భాగస్వామ్యం చేస్తామని, అంకితభావంతో పనిచేసే యువ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేసి గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.అనంతరం పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు కాలసాని సంజయ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్,దిశా కమిటీ మండల అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఉప్పాక ఉప సర్పంచ్ రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, చిట్టిమల్ల సతీష్ చారి, కొండేరు సంపత్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి పనులతో సూరారం ప్రజలకు ఇక్కట్లు

**•సూరారం గ్రామానికి దారి మూసివేతపై రైతుల ఆవేదన**

**ఎల్కతుర్తి, ఆగస్టు 27 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఎన్‌హెచ్-563 జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం స్టీల్ రాడ్లతో మార్గాన్ని మూసివేయడంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సూరారం గ్రామంలో సుమారు 300 గొల్లకుర్మ కుటుంబాలు ఉండగా, వారి వద్ద వేలాది గొర్రెలు, బర్రెలు ఉన్నాయని రైతులు తెలిపారు. పశువులను మేతకు తీసుకెళ్లేందుకు, వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఖాళీ నడకదారి ఎంతో అవసరమని పేర్కొన్నారు.గతంలో అందుబాటులో ఉన్న నడక మార్గాన్ని కూడా మూసివేయడంతో వల్భాపూర్ వైపు తిరిగి కిలోమీటర్‌కు పైగా ప్రయాణించి సూరారం చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హన్మకొండ



నుంచి హుజురాబాద్ వైపు వెళ్లే వారికి సూరారం స్టేజ్‌కు చేరుకునేందుకు ఈ మార్గం ఉపయోగపడేదని తెలిపారు.రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ స్థానిక ప్రజలు, రైతులు, పశు పోషకుల రాకపోకలకు కనీసం నడకదారినైనా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.అధికారులు, ఎన్‌హెచ్ సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# ఓటర్లు ఆందోళన చెందవద్దు : తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి.

**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి,ఆగస్ట్ 27.**

సర్ ప్రక్రియలో భాగంగా మండలంలోని ఓటర్లు గతంలో నమోదు చేసుకున్న వివరాల ఆధారంగా గత కొన్ని రోజుల క్రితం బిఎల్‌ఓ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో నమోదైన వివరాల ఆధారంగా గుర్తించబడిన పొరపాట్లను సరిదిద్దుకునే క్రమంలో ఓటర్లకు నోటీసులను ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా మండల వ్యాప్తంగా ఈ రోజు అన్ని



పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను పరిశీలించే క్రమంలో భాగంగా పినపాక పంచాయతీలో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొని ఓటర్లను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. అన్ని పంచాయతీలలో సర్ ప్రక్రియ కొనసాగుతుందని దీనిపై ఓటర్లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. మండల వ్యాప్తంగా 38 బూతులకు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 22వ తేదీ వరకు బూతుల వారీగా నిర్ణయించబడిన తేదీన మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత ఓటరు ప్రత్యక్షంగా పాల్గొని గుర్తించబడిన పొరపాట్లకు సరైన ధ్రువపత్రాలను సంబంధిత అధికారికి అందించాలని సూచించారు. ఈ సభలో స్థానిక సర్పంచ్ అలివేలు, బి ఎల్ ఓ ఎం సుగుణ, ఆర్ ఐ శ్యాంసుందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు గారు

మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు జువ్వాడి నర్సింగ్ రావు గారికి మరియు మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ గారికి ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర-- సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు గారు మహిళా సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు,కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు...

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర గ్రామంలోని స్వయం సహాయక సంఘం గ్రూప్ లలోని మహిళలు సహచరి ల తో కీసర పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు మరియు బి నాగరాజు సబ్- ఇన్స్పెక్టర్, యస్ అనిల్ కుమార్ సబ్- ఇన్స్పెక్టర్, డి జ్ఞానేందర్ రెడ్డి సబ్- ఇన్స్పెక్టర్ మరియు కె శ్రీనివాస్ సబ్- ఇన్స్పెక్టర్ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని రాఖీ పండుగ శు భాకాంక్షాలు తెలియజేస్తూ రాఖీలు కట్టించుకున్నారు.





# 124 డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్లతో భేటీ అయిన డిసి చాముండేశ్వరి

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 28**

124 డివిజన్ పరిధిలో సార్ స్పెషల్ ఇంటెన్ సేవ్ రివిజన్ సర్వే కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు అందించే విషయమై ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి శ్రీమతి చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు నార్నె శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.



ఈ సందర్భంగా డిసి చాముండేశ్వరి గారు మాట్లాడుతూ అన్-మ్యాపింగ్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు బీఎల్‌వోలు నోటీసులు అందించి, వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. నిర్ణీత తేదీ మరియు సమయంలో ఓటర్లు నిర్ణీత కేంద్రాలలో ఈఆర్వో, ఏఈఆర్వో ఎదుట ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా వారికి ఇచ్చిన నోటీసులో పేర్కొన్న పత్రాలు అప్లోడ్ చేసే అవకాశం ఉందని తెలియజేశారు. నోటీసు వచ్చినంత మాత్రాన ఓటు తొలగదని, అర్హులైన ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో 42.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు ప్రణాళికలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల ఆగస్టు 27;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పీఎం --కుసుమ్ పథకం కింద నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 42.5 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అడిగొప్పల, నరమాలపాడు, ముటుకూరు, రాయవరం, దుర్గి, కండ్లగుంట, మండాది, వెల్దుర్తి, కొప్పునూరు ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే పల్నాడు పవర్ వెంచర్స్ ఆధ్వర్యంలో 3 మెగావాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నెహ్రూ నగర్ తండాలో ఎఫ్ఎల్ఎస్ --పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలోనే తొలిసారిగా 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి




మాట్లాడుతూ.. పీఎం--కుసుమ్ పథకం ద్వారా రైతులకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సౌరశక్తి ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. సౌర విద్యుత్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ భారం తగ్గడంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. 42.5 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రణాళికలు అమలైతే మాచర్ల నియోజకవర్గంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు రైతులకు పగటిపూట నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మరింత అవకాశం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి, పల్నాడు జిల్లా ఎస్ ఈ పి. విజయకుమార్, ఈఈ ఎస్. సింగయ్య, మాచర్ల ఏడీఈ నాగ సురేంద్రబాబు, గురజాల ఏడీఈ ఆనందరావు, ఏఈ సీతారాములు, పల్నాడు పవర్ వెంచర్స్ నిర్వాహకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన చట్టాల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదు --- ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి

- **మండలం మొత్తం యూనిట్‌గా ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**
- **కుకునూరు మండల 5వ మహాసభలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ**

**కుకునూరు, ది.ఆగస్టు 27, 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

కుకునూరు మండల కేంద్రంలోని స్థానిక చర్చ్ హాస్టల్ వద్ద అమరజీవులు కుంజా బొజ్జి--సున్నం రాజయ్య నగర్లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం 5వ మండల మహాసభ గురువారం ఘనంగా నిర్వహించారు. మహాసభకు ముందు ఆదివాసీ గిరిజన సంఘం జెండాను సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు శ్యామల లక్ష్మణరావు, కాక ఆనంద్, సరియం హరినాథ్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, చట్టాలను పరిరక్షించడంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టంలోని నిబంధనలను నీరుగార్చే ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. 1/70 చట్టాన్ని తొలగించాలని



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 1700 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో, ఆదివాసీల హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా పోడు భూములు సాగుచేస్తున్న గిరిజనులకు 2006 జాతీయ అటవీ హక్కుల చట్టం ప్రకారం వ్యక్తిగత పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులను అటవీ శాఖ అధికారులు వేధించడం, పంటలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గిరిజనులపై దాడులకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గిరిజన చట్టాల జోలికొస్తే సహించే ప్రసక్తే లేదని, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు తదితర అభివృద్ధి కార్యక్రమాల వల్ల నిర్వాసితులవుతున్న గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగేలా మండలం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి ఆర్ఆర్ పరిహారం, పునరావాసం కల్పించాలని, గిరిజనుల




సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను కొనసాగిస్తామని కారం భాస్కర్ తెలిపారు. మహాసభ అనంతరం మహాసభ ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి, ఆర్ఓఎఫ్ఆర్ గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పోడు భూములకు పట్టాల కోసం వ్యక్తిగత క్లెయిమ్‌లను మండల తహసీల్దార్ పి.వి. చలపతిరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు కాక ఆనంద్, కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై. నాగేంద్రరావు, గిరిజన సంఘం నాయకులు పట్ల లక్ష్మయ్య, ఇరకం నాగేశ్వరరావు, కొండ రవి, కాక కిషోర్, గిగా సీతమ్మ, మిడియం భుదేమ్మ, కొంద్రు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనలో యువతే కీలక పాత్ర వహించాలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 27**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపిశాక్స్) సలఆదేశాల మేరకు పి.సి.ఎస్.ఎస్.--టి.ఐ. ఎన్‌జీవో ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షత, చిన్నచూపు చూపకుండా వారిని సమాజంలో భాగస్వాములుగా గౌరవించాలని కోరారు.

పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్ డబ్ల్యూ బి. విజయలక్ష్మి మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్ టి ఐ), వాటి నివారణ, కండోమ్ ఉపయోగం, హెచ్ ఐ వి (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017, ఎ ర్ టీ మందులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు మరియు




టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ నరసమ్మ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ నియంత్రణలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. హెచ్ ఐ వి పై సరైన అవగాహన కలిగి, అపోహలు మరియు వివక్షను దూరం చేయడంలో యువత ముందుండాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి నివారణ కార్యక్రమాల్లో 95-95-99 లక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ ఐ వి స్థితి గురించి అవగాహన కల్పించడం, హెచ్ ఐ వి పాజిటివ్‌గా గుర్తించబడిన వారిలో 95 శాతం మందికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 99 శాతం మందిలో వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

యువతలో హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై సరైన అవగాహన పెంపొందించడం ద్వారా కొత్త హెచ్ ఐ వి సంక్రమణలను నివారించడంతో పాటు, హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను తగ్గించి, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ బి. విజయలక్ష్మి, నరసమ్మ, పిఈ నాగవేణి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిబోయిన చక్రరావు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 27**

అల్లూరి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొయ్యూరు మండల సీనియర్ నాయకులు మేడిబోయిన చక్రరావు (చిన్న) నియమితులయ్యారు. ఈ మేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కదుల్లా శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

అదేవిధంగా ఇటీవల అల్లూరి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దివంగత నేత స్వర్గీయ లోకుల గాంధీ ప్రధాన అనుచరుడు అరిమెల రాజును కూడా ఈ సందర్భంగా నియమించారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మేడిబోయిన చక్రరావు, అరిమెల రాజులను కొయ్యూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మోర్చా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపరి శివకుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ మచ్చుల మంగతల్లి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జుర్ర గౌరీపార్వతి, జిల్లా నాయకురాలు బచ్చలి అన్నపూర్ణ, దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డీవీడీ ప్రసాద్, గిరిజన జిల్లా



మోర్చా కార్యదర్శి కొర్ర త్రినాథ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కాకరి ఉష, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుచ్చరి లక్ష్మణరావు, మాజీ మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, మండల కార్యదర్శి చిన్ని రాజు, కిసాన్ మోర్చా చింతపల్లి మండల అధ్యక్షులు పాంగి సుబ్బారావు, మురుకుర్తి సతీష్, బొంకు రాము, భాస్కర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతపల్లి లీలావతి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు బూదరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగను అరెస్టు చేసిన జగిత్యాల పోలీసులు...





**జనసముద్రం జగిత్యాల జిల్లా:ఆగస్టు 27**

జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర కు చెందిన తభుస్సుం ఇంట్లో ఈనెల 20వ తేదీన అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దొంగతనం చేసి నగదు మరియు బంగారం ఎత్తుకెళ్లారని ఆమె ఫిర్యాదు చేసింది..బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈరోజు జగిత్యాల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అనుమానాస్పదంగా కరీంనగర్ రోడ్ లో తిరుగుతున్న మొహమ్మద్ షహీద్ అనే వ్యక్తిని విచారించగా దొంగతనానికి తానే పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.. దాంతో అతని అరెస్టు చేసిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి నిందితుని నుండి 90 వేల రూపాయల నగదు మరియు 2.5 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకొని వాటిని పంచుల సమక్షంలో సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ తెలియజేశారు..

ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ జీవన్, చంద్రశేఖర్లను అభినందించారు

# సహస్ర దీపాల వెలుగులో శ్రీ కుంకుళ్లమ్మ ఆలయం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 27 ద్వారకాతిరుమల ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి సహస్ర దీపాల వెలుగులతో అద్భుతమైన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.పౌర్ణమి వేడుకల్లో భాగంగా భక్తులు ఆలయ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించి తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ ఆవరణలో ఓంకారం, శంఖు, చక్ర, నామాలు తదితర పలు దివ్య ఆకారాల్లో దీపాలను అమర్చి వెలిగించడంతో ఆలయ ప్రాంగణం దివ్యకాంతులతో కళకళలాడింది.అనంతరం ఆలయ అర్చకులు గర్భగుడిలో కొలువై ఉన్న అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల నడుమ మంగళ హారతులు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో భక్తుల నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సీఎం చంద్రబాబు మొగల్తూరు రాక

**సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే నాయకర్**

**స్థల పరిశీలన ఏర్పాట్లలోని నిమగ్నమైన జిల్లా అధికారులు**




**మొగల్తూరు ఆగస్టు 27 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

సెప్టెంబర్ 1న నరసాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో, ఈరోజు ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మొగల్తూరులోని పలు ప్రదేశాలతో పాటు బహిరంగ సభా ప్రాంగణాలను జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం డిఎస్పి సుధాకర్ రావు తో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

# క్యూఆర్ కోడ్ విధానం రద్దు చేయాలి

**- పాత పద్ధతే ముద్దు కొత్త పద్ధతి వద్దు**
**- మొగల్తూరు మండలం రేషన్ డీలర్లు వినతి**



మొగల్తూరు ఆగస్టు 27 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని, అపరిష్కృతంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్లు గురువారం మొగల్తూరు డిప్యూటీ తహసీల్దార్ డి.సుగుణ సంధ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి డీలరు వచ్చిన బియ్యం బస్తాలపై ఉన్న క్యూఆర్ కోడ్ను రెండు పర్యాయాలు స్కానింగ్ చేయాలనే నూతన నిబంధనను రద్దు చేయాలన్నారు. ఈ విధానం అమలు అయితే రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం తో పాటు సమయం కూడా వృదా అవుతుందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. కేవలం కిలోకి ఒక్క రూపాయి మాత్రమే కమీషన్ ఇస్తున్నారని ఈ కమిషన్ రేషన్ దుకాణం అద్దె, సహకుడు జీతం, కరెంట్, హమాలీ చార్జీలు పోను నెలకు రూ. 5వేలు కూడా మిగలడం లేదని డీలర్లు ఆవేదన చెందారు. వృద్ధుల డోర్ డెలివరీ విధానం రద్దు చేసి ఆకుటుంబ సభ్యులకు వృద్ధుల పేరున నామినీ ఇచ్చి రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అం దించారు. ఈ కార్యక్రమంలో సత్తినేని గజేంద్రరావు, మానేపల్లి పుల్లారావు, గొర్రె శ్రీను, దొంగ శ్రీ ఏడుకొండలు, వీరవల్లి శ్రీనువాసులు, పోతురెడ్డి సూరిబాబు, దూసనపూడి చిన్న, పెదసింగ్ భాస్కరరావు, నీలకంతేశ్వరరావు, దూసనపూడి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థి అక్షయ్ ను పరామర్శ.



**-అన్నిరకాలుగా అండగా వుంటానని భరోసా.**
**-మాజీ ఎంపీ ,తలారి రంగయ్య.**

కుందుర్పి , ఆగస్టు 27 జనసముద్రం న్యూస్ :

శెట్టూర్ లో ఎస్సీ హాస్టల్ కాంపౌండ్ వాల్ కూలి గాయపడిన విద్యార్థి అక్షయ్ ను ప్రస్తుతం అనంతపురం జి జి హెచ్ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈక్రమంలోనే అనంతపురం మాజీ ఎంపీ , కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త , తలారి ,రంగయ్య బుధవారం ఆసుపత్రి లో స్వయంగా సందర్శించి పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన. విద్యార్థి తక్షణ ఖర్చులు మరియు తదితర అవసరాల కోసం మాజీ ఎంపీ ఆర్థిక సహాయం అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా

తలారి ,రంగయ్య మాట్లాడుతూ, బాధిత విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. “ఆ విద్యార్థికి ఏ అవసరమొచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. హాస్టల్ భవనాల భద్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోనేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,చామలూరు, రాజగోపాల్, శెట్టూరు, బ్రహ్మసముద్రం, మండలాల కన్వీనర్లు, ఎం,ఎస్, హనుమంత రాయుడు, పాలబండ్ల ,చంద్రశేఖర్ రెడ్డి, ఎనములదొడ్డి ,మాజీ సర్పంచ్ , కుమారుడు, విజయ్ కుమార్, బసాపురం మాజీ సర్పంచ్, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కీసరలో బీఎల్ఓలకు అందని ఎలక్షన్ డ్యూటీ బకాయిలు..

కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

కీసర డివిజన్-1 పరిధిలోని బీఎల్ఓలు ఎస్ఐఆర్ పనుల్లో ఎంతో శ్రమిస్తున్నప్పటికీ, సుమారు మూడు సంవత్సరాలుగా ఎలక్షన్ డ్యూటీ బకాయిలు అందకపోవడం ఆందోళన కలిగిస్తుందని తుడుం శ్రీనివాస్ అన్నారు. ఈ విషయాన్ని కీసర మండల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డికి కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి బీఎల్ఓలకు రావాల్సిన బకాయిలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.”

## పట్లవీడులో కొనసాగుతున్న పొలాల రీసర్వే ప్రోగ్రాం

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం, ఆగష్టు 27;



వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ పరిధిలోని పొలాల్లో రీసర్వే ప్రోగ్రాం గురువారం కూడా కొనసాగింది. ఇందుకు రైతులు తమ సహకారాన్ని పూర్తిగా అందిస్తున్నారని జిటి సార్ తారక్ నాయక్ తెలిపారు.

**ఈ సందర్భంగా తారక్ నాయక్ మాట్లాడుతూ..**

రైతులు ఎవరైనా సరే తమ పొలాలను రీసర్వే చేయించుకొని తమకు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులచే డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఘన సన్మానం



ఒంగోలు ఆగస్టు 27 (జన సముద్రం న్యూస్)

ఒంగోలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నూతనంగా ఏర్పడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.వి. కమలాకర్ రావు, కే.కే.సి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలిని రాష్ట్ర నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డాక్టర్ షేక్ మహబూబ్ వలి చేస్తున్న సేవలను నాయకులు అభినందించారు. ముఖ్యంగా సుమారు 200 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించిన రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కీసర సర్కిల్-1కార్యాలయంలో అధికారుల జాడేది.

కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

తీవ్రంగా ఖండించిన కీసర మండల సమాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్

కీసర సర్కిల్-1కార్యాలయంలో సమస్యలు చెప్పుకునేందుకువస్తేఅధికారులు కనిపించరంటున్న ప్రజలు







కీసర: ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కీసర సర్కిల్ కార్యాలయంలో అధికారుల అందుబాటుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సోమవారం ప్రజావాణి కార్యక్రమంఉండటంతోఅధికారులుకార్యాలయంలో కనిపిస్తున్నప్పటికీ, మిగతా రోజుల్లో మాత్రం తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

దూర ప్రాంతాల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంటోందని వాపోతున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, నిర్మాణ అనుమతులు, ఇళ్లకు సంబంధించిన సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలపై అధికారులను కలిసేందుకు వచ్చిన వారికి సరైన సమాధానం లభించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

“అధికారులను కలుద్దామని కార్యాలయానికి వస్తే ఖాళీ కుర్చీలే కనిపిస్తున్నాయి.. మా సమస్యలు ఆ కుర్చీలకే చెప్పుకోవాలా?” అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణి ఒక్కరోజుకే పరిమితం కాదని, ప్రజల సమస్యలు ప్రతిరోజూ ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండేలా స్పష్టమైన సమయపట్టికను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఒకవైపు కీసర ప్రాంతం వేగంగా విస్తరిస్తుండగా, మరోవైపుప్రజాసమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోతే సమస్యలు మరింత జఠిలమయ్యే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.

సోమవారం వస్తేనే అధికారులు..

మిగతా రోజుల్లో ఖాళీ కుర్చీలేనా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కీసర సర్కిల్ కార్యాలయంలో అధికారుల హాజరు, ప్రజలకు అందుబాటు అంశంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, ప్రజలకు అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటారో స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## సాస్కి నిధులతో గ్రామాల్లో రూ.10.70 కోట్లతో 21 కి.మీ మేర రోడ్ల అభివృద్ధి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.27.

నందివాడ మండలంలో వరుసగా రెండో రోజు రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నిన్న రూ. 3.26 కోట్లు, నేడు రూ. 2.20 కోట్ల పనులకు భూమి పూజలు....చేసిన ఎమ్మెల్యే రాము

ఇలపర్రులో రూ. 40 లక్షలతో బీటీ రోడ్డు....

లక్ష్మీ నరసింహపురంలో రూ. 1.20 కోట్లతో బీటీ రోడ్డు...

అనమనపూడిలో రూ. 60 లక్షలతో జీపీకే రోడ్డు పనులకు శంకుస్థాపన....

దశాబ్దాల రోడ్డు సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు.... ధన్యవాదాలు చెప్పిన గ్రామస్తులు



మండలంలో సాస్కి నిధులతో భారీగా రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బుధవారం రూ. 3.26 కోట్లతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... గురువారం మరో రూ. 2.20 కోట్లతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (సాస్కి) నిధులు రూ. 40 లక్షలతో ఇలపర్రు బీటీ రోడ్డు, రూ. 1.20 కోట్లతో లక్ష్మీ నరసింహపురం బీటీ రోడ్డు, రూ. 60 లక్షలతో అనమనపూడి జీపీకే రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే రాముకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో ఆత్మీయంగా స్వాగతం పలకగా... దశాబ్దాలుగా తమ గ్రామాల్లో ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలకమని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

సాస్కి నిధులతో గుడివాడ నియోజకవర్గ పరిధిలో మొత్తం రూ. 10.70 కోట్లతో 21 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతున్నామని చెప్పారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని... నిర్ణీత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే రాము తెలిపారు.

శంకుస్థాపన కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,సింగాల రాధాకృష్ణ, మసిముక్కు వేణు, ఉప్పల వెంకటేశ్వరరావు, డిసి ఏసుబాబు, జనసేన మండల అధ్యక్షులు మండల సువారి తారక రామారావు, యలమంచిలి సుష్మ, ఇలపర్రు గ్రామ నాయకులు సుందర శ్రీనివాసరావు, సుంకర శ్రీధర్, కె. మోష, జవ్వాది ప్రేమానందం, తేరా చిన్ని బాబు, ముత్యాల లాజర్, లక్ష్మీ నరసింహ పురం నాయకులు సువారి వెంకట రంగారావు, సింగవరపు బాబురావు, పూజారి లక్ష్మీప్రసాద్, కోన సింహాద్రి, కుడుమూరి మాధవ వెంకట సత్యనారాయణ, సువారి తారకరామారావు, మజ్జడ వాసు దేవరావు, వై. వెంకటేశ్వరరావు, ముసునూరి లింగరాజు, అనమనపూడి నాయకులు తిరుమలరెడ్డి, సుబ్రహ్మణ్యం, అరసమిల్లి కృష్ణయ్య, పద్మ, శ్రీనివాస్, చిన్నబాబు, ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో మల్లేశ్వరి,పంచాయతీ రాజ్ డిఇ.బీ. రవి, ఏఈ సూరిబాబు...ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్తి రైతులు పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

### వ్యవసాయ శాస్త్రవేత్త కె. సత్యగోపాల్

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 27

జిల్లా వ్యవసాయ సలహా, సాంకేతిక కేంద్రాల వ్యవసాయ శాస్త్రవేత్త కె. సత్యగోపాల్ మాచర్ల, రెంటచింతల, దుర్గి, గురజాల మండలాల్లోని ప్రత్తి పంట పొలాలను గురువారం సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రత్తి పొలాలను పరిశీలించిన ఆయన గులాబి రంగు పురుగు నివారణకు ఎకరానికి 20 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. తెల్లదోమ నివారణకు లీటరు నీటికి డైఫెన్థియురాన్ 1.25 గ్రాములు, పచ్చదోమ నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ., పిండి నల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ 2.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. నేల సారం పెంపొందించేందుకు జీవ





ఎరువులను వినియోగించాలని సూచించారు. పంటలో పురుగుల ఉధృతి గమనించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వర రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. మార్కండేయులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఎస్. వెంకటేశ్వర్లు, బి. అంజినాయక్,కొత్తపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యమే మా లక్ష్యం: విర్డ్ చైర్మన్ ఎస్.వి.సుధాకర్.

## విర్డ్ లో 18 మందికి విజయవంతంగా భుజం-మోచేయి శస్త్రచికిత్సలు - 10 మంది దివ్యాంగులకు కృత్రిమ కాలిపర్స్ పంపిణీ.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఆగస్టు 27 ద్వారకాతిరుమల ప్రతినిధి

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవలను మరింత విస్తరిస్తామని విర్డ్ ఆసుపత్రి చైర్మన్ ఎస్.వి.సుధాకర్ అన్నారు. ద్వారకా తిరుమల విర్డ్ ఆసుపత్రిలో భుజం, మోచేయి సమస్యలతో బాధపడుతున్న 70 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, 18 మందికి డాక్టర్ శ్రీనాథ్ కామినేని ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం 10 మంది దివ్యాంగులకు ప్రోస్తసిస్ 3డీ ప్రింట్తో తయారైన కృత్రిమ అవయవాలు, కాలిపర్స్ను డాక్టర్ శ్రీనాథ్ కామినేని అందజేశారు. గుప్తా ఫౌండేషన్ చైర్మన్



శస్త్ర చికిత్సలు నిర్వహించిన వైద్య బృందం.



వైద్య సేవలు పొందిన లబ్ధిదారులు.

ఎం.ఎం.గుప్తా సహకారంతో వీటిని తయారు చేశారు.

ఈ కార్యక్రమంలో వి.నారాయణమూర్తి, ఐవీఆర్ సుధాకరరావు, ఎస్వీఎన్ఎన్ నివృత్ రావు, దేవస్థానం ఈవో త్రినాథరావు, డాక్టర్లు భవ్యచంద్ మన్నే, శ్రీనివాస్ కంభంపాటి, పీవీ నాగేంద్రబాబు, బాలాజీ,సింధు, రమ్య, మహిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గాలకు ప్రభుత్వ ఫలాలు నూటికి నూరుశాతం అందించాలి

**- అధికారులు, పోలీసులు ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి**
**-రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్**







నెల్లూరు, ఆగస్టు 27: జన సముద్రం జిల్లా ప్రతినిధి.

జిల్లాలో షెడ్యూల్డు కులాల అభివృద్ధికి, ఆయా వర్గాలకు కేటాయించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను నూటికి నూరుశాతం అందేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతిబాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ, సెక్రటరీ చిన్నరాముడుతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వివిధ సంక్షేమ పథకాల కేటాయింపులో ఎస్సీ వర్గాలకు దామాషా ప్రకారం ప్రయోజనాలు అందుతున్నాయా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, పలు కేసుల్లో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యులు కూలంకషంగా చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఆయా వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాల్లో ప్రత్యేక వాటా కేటాయించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి, ఆయా వర్గాలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో అభివృద్ధి సాధించేలా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు.

ప్రధానంగా పోలీసులు దళితులను గౌరవించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వివిధ కేసుల్లో న్యాయం జరగక బాధితులు ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారని, ప్రతి కేసులోనూ పోలీసులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, నిరుపేద దళితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయం, విద్య, ఉద్యోగ రంగాల్లో ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న అన్ని పథకాలు నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీలకు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కమిషన్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ప్రత్యేకంగా విచారించి, త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్పీకి, కమిషన్ సభ్యుల సమక్షంలో వివరించగా, వారికి అండగా ఉంటామని, బాధితులు స్వయంగా తనను కలవాలని ఆమె భరోసా కల్పించారు. అన్ని పోలీసు స్టేషన్లలోనూ ఎస్సీ బాధితుల కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

తొలుత వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ జనాభా వాటా కేటాయింపు, ఆయా వర్గాల అభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జిల్లాలో నమోదైన కేసులను బాధితుల సమక్షంలో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ పోలీసులను ఆదేశించారు.

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సాదరంగా స్వాగతం పలికారు.

ఈ సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ సెక్రటరీ చిన్నరాముడు, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎఎస్పీ సౌజన్య, డిఆర్‌వో విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న విజయసాయిరెడ్డి

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.27.

క్రైస్తవ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఆరోపణలకు- ఆధారాలు చూపాలి అని అన్నరు.

మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైమతమార్పిడులనుప్రోత్సహించారంటూ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ విమర్శలు చేయడం ఎవరికైనా హక్కే. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిపై మతమార్పిడులను ప్రోత్సహించారని వంటి తీవ్రమైన ఆరోపణలు చేసినప్పుడు, వాటికి కనీసం ఒక ప్రభుత్వ ఉత్తర్వు (జీ.వో.), నిధుల మంజూరు పత్రం, అధికారిక ఉత్తర్వు లేదా ప్రభుత్వ రికార్డు చూపించాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. జగన్ ప్రభుత్వం ఏ చర్చికి నిధులు ఇచ్చింది? ఏ చర్చి నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేసింది? ఏ శాఖ నుంచి నిధులు విడుదలయ్యాయి? ఏ జీ.వో. ద్వారా ఆ నిధులు ఇచ్చారు? విజయసాయిరెడ్డి ప్రజల ముందుకుఆ పత్రాలను తీసుకురావాలి. విజయవాడ ఆలయాల విషయంలో వాస్తవం ఏమిటి? మతం పేరుతో రాజకీయాలు చేయొద్దు. క్రైస్తవులు, హిందువులు, ముస్లింల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి అధికారం కోసం రాజకీయంగా ఎంతకైనా దిగజారిపోవచ్చని విజయసాయిరెడ్డి తాజా వ్యాఖ్యలు మరోసారి నిరూపిస్తున్నాయి. రాజకీయంగా ప్రజల విశ్వాసాన్ని పొందడానికి అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమం వంటి అంశాలపై మాట్లాడాల్సిన వ్యక్తి... ఇప్పుడు మతాన్ని రాజకీయాలకు అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య విభజన సృష్టించే ప్రయత్నం చేయడం దురదృష్టకరం.

ఈ దేశం ఒక్క మతానికి చెందినది కాదు. హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులు, ఇతర అన్ని మతాల ప్రజలు కలిసి జీవించే దేశం భారతదేశం. మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన మతాన్ని ఆచరించే స్వేచ్ఛను కల్పించింది. ఒక మతాన్ని కాపాడటానికి మరో మతాన్ని శత్రువుగా చిత్రీకరించడం భారతీయ సంస్కృతికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. మతాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారా?

విజయసాయిరెడ్డి ఈరోజు మీడియా ముందుకు వచ్చి మత నిరోధక బిల్లు, మతమార్పిడులు అంటూ మాట్లాడుతున్నారు. ఇంతకాలం మీరు ఎక్కడ ఉన్నారు? గతంలో మేము క్రైస్తవులకు పంచాయతీల పరిధిలో చర్చిల నిర్మాణానికి అవసరమైన అనుమతులు కల్పించాలని కోరుతూ మీ దృష్టికి సమస్యలను తీసుకువచ్చాం.అప్పుడు మాట్లాడని నోరు...అప్పుడు స్పందించని గొంతు...అప్పుడు క్రైస్తవుల సమస్యలపై ఎందుకు స్పందించలేదు?

ఈరోజు మాత్రం మతం పేరుతో రాజకీయ వ్యాఖ్యలుచేయడానికిఎందుకుతొందరపడుతున్నారు ? ప్రజలు ఈ వ్యత్యాసాన్ని గమనిస్తున్నారు. మతం ప్రజల విశ్వాసం --- రాజకీయ నాయకుల ఆయుధం కాదు హిందూ మతం పేరుతో రాజకీయాలుచేయడం,క్రైస్తవులనుఅనుమానాస్పదంగా చూపించడం, ముస్లింలను రాజకీయ ప్రత్యర్థులుగా చిత్రీకరించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. అదే విధంగా క్రైస్తవుల హక్కులను కాపాడటం అంటే హిందువులకు వ్యతిరేకంగా నిలబడటం కాదు. ముస్లింల హక్కుల గురించి మాట్లాడటం అంటే హిందూ మతాన్ని అవమానించడం కాదు.హిందువుల ఆధ్యాత్మిక హక్కులను గౌరవించడం అంటే క్రైస్తవులు, ముస్లింలపై ద్వేషం పెంచడం కాదు మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత మన గ్రామాల్లో, పట్టణాల్లో ఎన్నో దశాబ్దాలుగా హిందూ, క్రైస్తవ, ముస్లిం కుటుంబాలు పరస్పరం సోదరభావంతో జీవిస్తున్నాయి. పండుగలు వేరు కావచ్చు







**విజయసాయిరెడ్డికి కొన్ని సూటి ప్రశ్నలు**

1. మీరు మతమార్పిడుల గురించి మాట్లాడుతున్నట్లయితే, మీ వద్ద ఉన్న ఆధారాలు ఏమిటి?
2. ఏ ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా మతమార్పిడులకు ప్రోత్సాహం ఇచ్చారు?
3. ఏ చర్చికి ప్రభుత్వ నిధులు ఇచ్చారు?
4. ఏ G.O. ద్వారా నిధులు మంజూరు చేశారు?
5. గతంలో చర్చిలకు అనుమతులు, ప్రార్థనా స్థలాల సమస్యలపై ప్రజలు మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు మీరు ఏ చర్యలు తీసుకున్నారు?
6. అప్పట్లో స్పందించకుండా ఇప్పుడు మాత్రమే మతం పేరుతో ఎందుకు రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారు?
7. నిజంగా మీ ఉద్దేశం మతమార్పిడులను అరికట్టడమే అయితే, అన్ని మతాల ప్రజల హక్కులను సమానంగా గౌరవించే విధానంపై ఎందుకు మాట్లాడటం లేదు?
8. మత సామరస్యాన్ని కాపాడే ప్రయత్నం చేయకుండా ఒక మతాన్ని మరో మతానికి వ్యతిరేకంగా నిలబెట్టే వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నారు?

మత నిరోధక బిల్లు పేరుతో ప్రజలను విభజించకండి

2016లో కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడలో గతంలో టీడీపీ అధికారంలో ఉండగా విజయవాడలో పుష్కరాల పేరుతో 40కి పైగా ఆలయాలను కూల్చేస్తే,
వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక వాటిని మళ్లీ నిర్మించారు. విజయసాయిరెడ్డి ఆనాడు దేవాలయాలు కూల్చిన చంద్రబాబునాయుడుని ప్రశ్నించగలవా

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక శ్రీవాణి ట్రస్టు ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీల్లో 4,111 కొత్త ఆలయాల నిర్మాణాలు మొదలు పెట్టి ఒక్కదానికి రూ.10 లక్షలు కేటాయించడం జరిగింది.అందులో 80 % రామాలయాలే.

అమరావతి,చెన్నై,భువనేశ్వర్,జమ్ముకశ్మీర్, విశాఖపట్నంతో పాటు అమెరికాలో శ్రీవారి ఆలయాలను నిర్మించారు.

హిందువుల కొరకు ఇంతచేసిన జగన్ జగన్మోహన్ రెడ్డి గారు,క్రిస్టియన్ల కోసం ఓ చర్చి నిర్మించినట్లు గాని,నిధులు ఇచ్చినట్లు గాని ఒక్క జీ.వో.అయినా చూపించగలవా? విజయ సాయిరెడ్డి! ఇలా మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఉన్న నీపై బి.ఎన్.ఎన్.196, 299, 302 వేసి అరెస్టు చేయాలి.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ సంఘాలు పాల్గొని విజయసాయిలపై ఫిర్యాదు చేయడం జరిగినది.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ : ఎంపీడీవో భారతి

తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 27/ జనసముద్రం న్యూస్ :

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వుల మేరకు స్థానిక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సాధారణ ఎన్నికల నిమిత్తం వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితాను 25వ తేదీన ప్రచురించినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. ఈ ముసాయిదా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే నేటితో ముగియనున్నందున సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందజేయాలని మండల ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.



# సంస్కృత సప్తహ మహోత్సవానికి డాక్టర్ శంకర్ ఆహ్వానం



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 27:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఢిల్లీ కేంద్ర సంస్కృత విశ్వావిద్యాలయం సంయుక్త ఆధ్వర్యములో తెలుగు సంస్కృత అకాడమీ కడప నగరం హౌసింగ్ బోర్డు శ్రీ కోదండ రామాలయములో 29 తేదీ శనివారం జరిపే సంస్కృత సప్తహ మహోత్సవానికి ఒంటిమిట్ట శ్రీపోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్‌నుముఖ్య అతిధి గా ఆహ్వానించారు.కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పులివెందుల కళాశాల సంస్కృత అధ్యాపకురాలు డాక్టర్ నాగేంద్రమ్మ వ్యవహారిస్తారు. సమావేశంలో విశిష్ట అతిధిగా కడప జిల్లా చిన్మాయా మిషన్ అధ్యక్షులు తురియానందస్వామి,మరో ముఖ్య అతిధులుగా బి జె పి రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, ఆత్మీయ అతిధులుగా హౌసింగ్ బోర్డు రామాలయం ధర్మకర్త దేశిరెడ్డి వెంకటరెడ్డి, కడప జిల్లా రచయితల సంఘము కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పాల్గొంటారని నిర్వాహకులు దామోదరమ్మ,సుమన, మమతా తెలిపారు. సమావేశంలో సంస్కృత భాషభివృద్ధికి కృషి చేసిన నాగమునిరెడ్డి మరియు చెన్నారయాలను సత్కరించే ఈ కార్యక్రమాన్ని రంగాచార్యులు, శ్యామలనంద ప్రసాద్, నరసింహాచర్య, కోటిరత్నం తదితరులు సమీక్షస్తారు,వివిధ అంశాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందించిన అనంతరము సాంస్కృతిక కాయాక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన యాగంటి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 27;

మాచర్ల పట్టణంలోని యాదవ బజార్‌లో జరిగిన తిక్కా శ్రీను యాదవ్ కుమారుడు కోటేశ్వరరావు, వీర్ల హనుమంతురావు యాదవ్ కుమార్తె రోహిత వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల, ఉపాధ్యాయుల భారీ నిరసన ర్యాలీకి మద్దతు ప్రకటించిన శివారెడ్డి



**నవులూరి శివారెడ్డి ,**
**అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి**
**సెల్... 9761088999.**



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 27;

మాచర్ల పట్టణం లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల, ఉపాధ్యాయులు చేస్తున్న భారీ నిరసన ర్యాలీకి అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరటంలో న్యాయం ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని శివారెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ కమిషన్‌కు 196 దరఖాస్తులు





నెల్లూరు, ఆగస్టు 27: జన సముద్రం జిల్లా ప్రతినిధి

జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్‌కు ఎస్సీ సంఘాల నేతలు, ప్రజలు మొత్తం 196 దరఖాస్తులు అందించారు.

గురువారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ బాధితుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతిబాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ, సెక్రటరీ చిన్నరాముడు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎస్సీ ప్రజలు తమ సమస్యలు, కేసులకు సంబంధించి 196 అర్జీలను కమిషన్‌కు అందించారు. అందిన ప్రతి అర్జీని పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. తమకు అందిన అర్జీల్లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, పలు పోలీసు కేసులపై కూడా ఫిర్యాదులు అందినట్లు ఆయన స్పష్టం చేశారు.

DIPRO, I&PR, NELLORE చేశారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌కు ఘనస్వాగతం

నెల్లూరు, ఆగస్టు 27: జనసముద్రం జిల్లా ప్రతినిధి.


జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు.నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు.

తొలుత ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకున్న కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, సభ్యులకు ఎం ఎల్ సి బీద రవిచంద్ర , డిఆర్‌వో విజయ్‌కుమార్ ఘన స్వాగతం పలికారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**జనసముద్రం న్యూస్, అమడగూరు 27/08/2026**

అమడుగురు మండలం మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ పట్రవాండ్లపల్లి నివాసి అయిన జెరిపిటి హనుమంతప్ప వయస్సు 56 సంవత్సరాలు ఆయన అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఒక సైనికుడిలా వెన్నుదన్నుగా అగ్రవర్ణాల నుండి ఎన్ని ఇబ్బందులు పెట్టిన నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడుగా ఉంటాను తప్ప వేరే మాటే లేదు అని గంటపదంగా బల్ల గుద్ది మరి చాలా సందర్భాల్లో చెప్పేవాడు ఇటువంటి నాయకుడిని కోల్పోవడం తెలుగుదేశానికి పెద్ద లోటు ఏర్పడింది ఈ విషయాన్ని మన మన మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ఫోన్లో కుటుంబ సభ్యులతో కుటుంబ సభ్యులతో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు మన పుట్టపర్తి శాసన సభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ లక్ష్మీనారాయణ శంకర్ టైలర్ జయరాం వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు విడగొట్ట రమణ గుర్రంకొండ తిరుపాల్ జ జై చంద్ర రామానుజులు డాక్టర్ రవి డీలర్ ప్రసాద్ డీలర్ రెడ్డప్ప ఆంజనేయులు రామాంజనేయులు మహమ్మదాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చల్ల ఉచ్చప్ప మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పార్వతీ సమేత నాగ మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు, ఆగస్టు, 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కలిగిరి మండలం నాగసముద్రం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.

అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్వతీ సమేత నాగ మల్లేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

మన ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతికి దేవాలయాలు ప్రతీకలని, ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జ్ఞానసాయికి భక్తుల రద్దీ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.27.**

శ్రీ జ్ఞానసాయి దర్శనానికి భక్తుల రద్దీ అధికమైంది. గురువారం వేకువజామునే మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలోవేద పండితులు విశేషాభిషేకాలను చేపట్టారు.

అనంతరం సాయికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను

స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ దేవాలయాలను దర్శించుకున్న మాచర్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 26;**

మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం, శ్రీమద్విరాట్‌పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, ఒంటిమిట్ట రాములవారి దేవాలయం మరియు కడప దర్గా ని దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కొమెర శ్రీను, కొమెర సాంబ, ఉప్పుతోళ్ళ దుర్గారావు, దేరంగుల పెద దాసరయ్య ఉన్నారు.

## రివ్యూ మీటింగ్ ను ఎస్సీలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 27;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ పల్లాడు జిల్లా రివ్యూ మీటింగ్ నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ది.28-08-2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ హాజరవుతారని వారితోపాటు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మరియు పల్నాడు జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పల్నాడు జిల్లాలోని ఎస్సీ లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు

డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లు, హక్కులు అమలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు, కేసుల స్థితి సమీక్ష,, దళితుల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు, జిల్లాస్థాయి నుండి వచ్చిన అర్జీలు పరిశీలన వంటి సమస్యలపై రివ్యూ మీటింగ్ జరుగుతుందని పల్నాడు జిల్లాలోని దళితులు అనబడిన ఎస్సీలు తమకున్న సమస్యలను నేరుగా వచ్చి రాష్ట్ర ఎస్సీ కమిషన్ దృష్టికి అర్జీల ద్వారా తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఇది ఎస్సీలకు మంచి శుభ పరిణామం అని ప్రసాద్ అన్నారు.

## టిడిపి కార్యాలయంలో అర్జున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నెల్లూరు, ఆగస్టు 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లోని టిడిపి కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయుడు డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు మోర్ల మురళి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.

ఈ కార్యక్రమం లో మండల టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వి శేషయ్య మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయుడు డాక్టర్ అర్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయన దృష్టికి ఎటువంటి



సమస్యలు తీసుకొని వెళ్ళిన వాటిని పరిష్కరించే దిశగాఆయనచేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ ఎన్నికల క్యాంపెయిన్ సమయంలో డాక్టర్ అర్జున్ రెడ్డి తన తల్లి విజయం కోసం ఎంతో కృషి చేశారన్నారు. రాబోయే కాలంలో అటు డాక్టర్ వృత్తిలోను, రాజకీయాలలో ఆయన మరెన్నో ముందు అడుగులు వేయాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయమ్మ, బత్తల హరికృష్ణ, దుగ్గిశెట్టి హరినాథ్, జగదీష్, శేషయ్య,ఉసిరిపాటి ప్రసాద్,పర్వీన్, వైస్ చైర్ పర్సన్ నస్రీన్,కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, సిహెచ్ శ్రీదేవి, తాళ్ల వైష్ణవి, మల్లారెడ్డి, మైనార్టీ నాయకులచాందినిభాష,సుభాని,సందానికార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పామాయిల్ హార్వెస్టింగ్‌లో రైతులు, రైతు కూలీలు, గెలకోత కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు27**

పామాయిల్ గెలలను కోసే సమయంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు, చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్ఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, గోద్రెజ్ గ్రోవ్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులతో కలిసి చింతలపూడిలో పామాయిల్ ప్లాంటేషన్ రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

పామాయిల్ హార్వెస్టింగ్ సమయంలో విద్యుత్ తీగలకు సమీపంలో గెలలను కోసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై ప్రమాదాలు, గాయాలు, మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు రైతులకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు సమీపంలో పామాయిల్ గెలలను కత్తిరించే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.విద్యుత్ తీగలకు సమీపంలో పామాయిల్ చెట్లు, గెలలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని అధికారులు తెలిపారు. హార్వెస్టింగ్ ప్రారంభించే ముందు ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ లైన్లను పరిశీలించాలని సూచించారు. విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా సమీపంలో ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా పనులు చేపట్టకూడదని స్పష్టం చేశారు.అవసరమైన సందర్భాల్లోముందుగానే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి, విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు నిర్ధారించుకున్న తర్వాతే హార్వెస్టింగ్ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగిలే అవకాశం ఉన్న పొడవైన కత్తులు, రాడ్లు తదితర పరికరాలను ఉపయోగించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

రైతులు రబ్బరు గ్లౌజులు, బూట్లు వంటి భద్రతా



పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని అధికారులు సూచించారు. హార్వెస్టింగ్ పనులను ఒంటరిగా చేయకుండా కనీసం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి నిర్వహించాలని తెలిపారు. ఒకరు ప్రమాదంలో చిక్కుకున్న సమయంలో వెంటనే సహాయం అందించేందుకు తోటి వ్యక్తులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.

**విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు:**

విద్యుత్ లైన్ల సమీపంలో పామాయిల్ గెలలను కోసే సమయంలో విద్యుత్ తీగలకు చెట్టు భాగాలు, పరికరాలు తగలకుండా తగినంత దూరం పాటించాలని అధికారులు సూచించారు.

పనులు ప్రారంభించే ముందు విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలించి, ప్రమాదం ఉందని అనిపిస్తే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు సంబంధిత అధికారులు నిర్ధారించిన తర్వాత మాత్రమే పనులు ప్రారంభించాలని, స్వయంగా విద్యుత్ లైన్లను తాకడం, తొలగించడం లేదా మార్చే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.

భద్రతా నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని అధికారులు రైతులకు వివరించారు.

ఈ భద్రతా చర్యలను పామాయిల్ రైతులు పాటించేలా తమ వంతు సహకారం అందిస్తామని



గోద్రెజ్ గ్రోవ్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. హార్వెస్టింగ్ సమయంలో రైతులకు అవసరమైన భద్రతా సూచనలు అందిస్తూ ప్రమాదాల నివారణకు సహకరిస్తామని తెలిపారు.

ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సమాచారం:

ఎవరైనా విద్యుత్ ప్రమాదానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం కోసం 108 అంబులెన్స్‌కు, పోలీస్ సహాయం కోసం డయల్ 112కు, అలాగే సంబంధిత విద్యుత్ శాఖ ఫిర్యాదుల కొరకు 1912 కాల్ సెంటర్ కు సమాచారం అందించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదానికి గురైన వ్యక్తిని రక్షించే క్రమంలో ఇతరులు కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున పరిస్థితిని అంచనా వేసి, విద్యుత్ సరఫరా నిలిపివేసే వరకు తీగలు లేదా బాధితుడిని నేరుగా తాకరాదని సూచించారు.

పామాయిల్ హార్వెస్టింగ్‌లో రైతుల భద్రతే ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ లైన్ల సమీపంలో పనులు చేపట్టే ప్రతి రైతు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పోలీస్, విద్యుత్ శాఖ, పామాయిల్ సంస్థల సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై వివరంగా అవగాహన కల్పించారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ బాధితులకు అండగా సుధారెడ్డి.

**- పల్లె నుంచి తెలుగు రాష్ట్రాలకు ఎదిగిన సుధారెడ్డి పౌండేషన్ మరియు మెయిల్ సంయుక్త సేవలు...**

**- హైదరాబాదులో 'పింక్ పవర్ రన్' 20వేల మందితో సూపర్‌హిట్...**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.27.**

పల్లెకు ఉపకారం చేసే ఉపకారుల సేవలు తెలుగు రాష్ట్రాల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనను పెంచేందుకు మార్గదర్శకులు అవుతున్నారు.

వారే గుడ్లవల్లేరు మండలం డోకిపర్రుకు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్), సుధారెడ్డి పౌండేషన్ అధినేతలు పురిటిపాటి కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు. అభివృద్ధితో పాటు ప్రజల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించటంలో భాగంగా గతంలో 'పింక్ పవర్ రన్' అనే కార్యక్రమాన్ని డోకిపర్రులో ప్రముఖులతో చేపట్టడమే కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సమాజ హితులని చెప్పేందుకు నిదర్శనం. గతంలో హైదరాబాదు గచ్చిబౌలి స్టేడియంలో ఈ 'పింక్ పవర్ రన్ జరిగింది. ఈ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నించారు. దాతృత్వం అంటే సుధారెడ్డిదేనని అందరూ అంటారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించే లక్ష్యంతో 'పింక్ పవర్ రన్ 2.0'ను 2025 సెప్టెంబర్ 28న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ 2025 ఓపాల్ సుచాత చువాంగ్‌శ్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమెతో పాటు మిస్ వరల్డ్ ఆసియా క్రిష్ణా గ్రావిడెజ్, మిస్ ఇండియా వరల్డ్ నందిని గుప్తా, ఇతర ఖండాల విజేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లీ, టెన్నిస్



దిగ్గజం యాండర్ పేస్ మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సుమారు 20,000 మందికి పైగా ప్రజలు ఈ అవగాహన పరుగులో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చు అనే అంశంపై ఈ కార్యక్రమంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా జూలియా మోర్లీకి 'ఎక్సలెన్స్ ఇన్ మెంటార్‌షిప్ అవార్డు 2025'ను ప్రదానం చేశారు. 2026లో ఈ కార్యక్రమాన్ని 'పింక్ పవర్ రన్ బియాండ్ బోర్డర్స్' పేరిట 140దేశాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్నట్లు సుధారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సుధా రెడ్డి ఫౌండేషన్ మరియు మెయిల్ ఫౌండేషన్లు మహిళల ఆరోగ్యం పట్ల సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి. సుధా రెడ్డి నిర్వహించే 'పింక్ పవర్ రన్' అనేది బ్రెస్ట్ క్యాన్సర్ (రొమ్ము క్యాన్సర్) పై అవగాహన పెంచడానికి, క్యాన్సర్‌తో పోరాడుతున్న మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం. దీనిలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, క్యాన్సర్ యోధులు ఇందులో పాలుపంచుకున్నారు. ఇది సామాజిక సేవలో భాగంగా హైదరాబాద్‌లో జరిగింది. బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించి దాని నివారణ, చికిత్సపై ప్రజలకు సుధారెడ్డి తెలియజేశారు. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా, గచ్చిబౌలి స్టేడియం వంటి ప్రదేశాలలో ఈ పింక్ పవర్ రన్ జరిగింది. బ్రెస్ట్ క్యాన్సర్‌తో పోరాడుతున్న మహిళలకు ఈ కార్యక్రమంతో మద్ధతుగా నిలిచి వారిలో ధైర్యాన్ని నింపారు.

**2024లోనే శ్రీకారం...**

బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనకు పింక్ పవర్ రన్.. 2024లో శ్రీకారం చుట్టారు. కఠినమైన సమయంలో పోరాడుతున్న తోటి మహిళలకు అండగా నిలిచింది సుధారెడ్డి పౌండేషన్. క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన మహిళా యోధులకు మద్ధతునిచ్చేందుకు ఆడవాళ్లందరినీ ఒకచోటకు చేర్చే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పింక్ పవర్ రన్2024 తొలిగా సెప్టెంబర్ 29న ప్రారంభించారు. తొలుత ఈ సందర్భంగా సుధారెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ సుధారెడ్డి, డాక్టర్ సుధాసిన్హా, బాడ్మింటన్ స్టార్ పివి సింధు పాల్గొన్నారు. పింక్ పవర్ రన్ కోసం టీ షర్ట్, మెడల్‌ను ఆవిష్కరించారు. బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్లే మహిళలు మృత్యువాత పడుతున్నారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే ఈ పింక్ పవర్ రన్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తొలి ఎడిషన్‌లో భాగంగా 3కే, 5కే, 10కే రన్ నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు.

## భూముల (22`A) సమస్యలపై పరిష్కార వేదిక

**నెల్లూరు, ఆగస్టు 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు రూరల్ ఎమ్మార్వో కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నిషేధిత భూముల (22`A) సమస్యలపై పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన నెల్లూరు రూరల్ తహసీల్దార్ సుధీర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

సొంత భూమి అయినప్పటికీ 22(ఏ) నిషేధిత భూముల జాబితాలో ఉండడం వల్ల అమ్మకానికి గాని, మార్పిడికి గాని వీలుకానందువల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల పరిస్థితులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రైతు సోదరులందరూ కూడా 22 (ఏ) భూముల మీద ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిషేధిత భూముల జాబితా నుండి విముక్తి పొంది, శాశ్వత పరిష్కారం పొందే విధంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు (22ఏ) నిషేధిత భూసమస్యలపై ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సు పెట్టి శాశ్వత పరిష్కారం దిశగా రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు, అర్హులైన రైతులకు 22(ఏ) జాబితా నుండి విముక్తి చేయడం జరుగుతుందని

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని రైతు సోదరులందరూ కూడా భారీ ఎత్తున హాజరయ్యారు,



ప్రతి గ్రామానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, తహసీల్దార్ ని, డిప్యూటీ తహసీల్దార్ ని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని, వీఆర్వోలు, గ్రామాల పార్టీ నాయకులు అందరూ కలిసి గ్రామాలకు సంబంధించి దగ్గరుండి6 సమస్య పరిష్కరించే దిశగా ఒక మంచి నిర్ణయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, కావున 22 (ఏ) నిషేధిత భూముల సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యకు పరిష్కారం పొందవలసిందిగా తెలియజేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు నిర్వహించన ప్రత్యేక రెవెన్యూ సదస్సులో 22ఏ కి సంబంధించి వచ్చే అర్జీలపై ప్రత్యేక చొరవ తీసుకొని, కచ్చితంగా ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా ఉన్న 22(ఏ) ప్రకారం పేపర్లు ఎవరైతే అందచేస్తారో వారికి పూర్తిగా, 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి విముక్తి కలిగించేందుకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం నిరంతరం కృషి చేస్తుందనీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో 857 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి మరియు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

పై కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాపూరు శేఖర్, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్చార్జి వేమిరెడ్డి సురేందర్ రెడ్డి , రెవెన్యూ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయండి
## బేస్తవారిపేట మండలంలో ప్రచార పాంప్లెట్ ఆవిష్కరణ

**బేస్తవారిపేట, ఆగస్టు 27 (జన సముద్రం న్యూస్)**

సెప్టెంబర్ 6వ తేదీన మార్కాపురంలో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సభను విజయవంతం చేయాలని మాలల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బేస్తవారిపేట మండలంలో రాజ్యాంగ పరిరక్షణ సభకు సంబంధించిన ప్రచార పాంప్లెట్‌ను నాయకులు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి మంచా సాయి, కోశాధికారి వేమా శంకర్, గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షుడు దార్ల సురేష్ బాబు, బేస్తవారిపేట మండల అధ్యక్షుడు పల్లపాటి ప్రభాకర్తో పాటు పలువురు మాల సంఘం నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.






ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు మాలల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న సభకు మాలలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మాలల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్నఈకార్యక్రమంలోమాలసహోదరులందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని మాలల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## బోయిన వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, ఆగస్టు 27;**

వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య కుమారుడు రాజశేఖర్ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, పట్లవీడు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండలం యూనిట్ ఇంచార్జ్ రొండి ఆంజినేయులు, జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, మిరియాల వెంకటేష్, బోయిన పెద్ద లింగయ్య, అంజిరెడ్డి, నక్కా మణి కంఠ, ఉప్పలపాటి గంగాధర్, పేర్ల శ్రీనివాసరావు (వరుడు మామ), జి.లింగారావు, దుగ్గెంపూడి జానకి రామయ్య, నలబోతుల రవి, రాయంకుల వెంకట్రావు, నలబోతుల రామయ్య, నాదెండ్ల బ్రహ్మయ్య, మాదరబోయిన తిరుపతయ్య, భాషా పలువురు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు. ఈ వివాహ కార్యక్రమం సందర్భంగా ఢీజే ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు.






## 5రోజుల పని దినాలను అమలు చేయాలి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.27.**

బ్యాంకులకు 5రోజుల పని దినాలను అమలు చేయాలని గుడివాడ యూఎఫ్‌బీయూ యూనిట్ ఆధ్వర్యంలో బ్యాంకుల ఉద్యోగులు నిరసన చేపట్టారు. మండలంలోని అంగలూరు కెనరాబ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు భాస్కరరావు, శరశ్చంద్ర, మహ్మద్ బేగ్, రాంగోపాల్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎల్ఐ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. బ్యాంకు ఉద్యోగులకు ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

## మంత్రి పర్యటన విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు
## ఒంగోలులో నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 27 ద్వారకాతిరుమల ప్రతినిధి**

మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని జోనల్ కోఆర్డినేటర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒంగోలు, నెల్లూరు జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.

సమావేశ ప్రాంగణం, వేదిక, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరంస్థానిక నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై జన సమీకరణ, సమన్వయంపై చర్చించారు.




ఒంగోలు పార్లమెంట్ టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

ప్రతి నియోజకవర్గం నుంచిపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి
## ప్రభుత్వాసుపత్రి వద్ద నిరసన



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 27**

మాచర్ల, గురువారం: రాష్ట్ర ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ప్రాతిపికన పనిచేస్తున్నారు మెడికల్ సిబ్బంది గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతిపూర్వక నిరసన నిర్వహించారు. వారు తమ సమస్యలు అధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కారమవేసే వరకు దశలవారీగా ఆందోళనను కొనసాగిస్తామని తెలిపారు. నిరసనలో పాల్గొన్న సిబ్బంది పేర్కొన్నట్లు, ప్రస్తుతం కాంట్రాక్ట్ విధానంలో పనిచేసే ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరించి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని వారి ప్రధాన డిమాండ్. రెగ్యులర్ ఉద్యోగులతో సమాన బాధ్యతలు నిర్వహించినప్పటికీ, వారికి సమాన వేతనం ఇవ్వకపోవడం పెద్ద సమస్యగా ఉందని వారు తెలిపారు. కుటుంబ జీవనాధారానికి ప్రస్తుతం అందుతున్న వేతనాలు సరిపోడం లేదని ఆవేదన వ్యక్తంగా, ఉద్యోగ భద్రత లేకపోవడంతో భవిష్యత్ నిర్ధారణ లేకపోతున్నదన్నారు.

సిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ప్రభుత్వాన్ని వారి సమస్యలపై సానుకూలంగా స్పందించమని, కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వతంగా నియమించి రెగ్యులర్ ఉద్యోగులతో సమాన వేతనాల ఏర్పాటు చేయమని విజ్ఞప్తి చేశారు. వారు నిరసన ద్వారా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళు న్నట్లు పేర్కొన్నారు.

నిరసన కార్యక్రమంలో స్టాఫ్ నర్సులైన అన్నా మేరీ, శివరంజని, మోాశ్వరి, సౌజన్య, లక్ష్మి, శకుంతల, రజిత, శ్రీలత, సహనాజ్, కామేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం. కళ్యాణ్, ఫార్మసీ ఉద్యోగి అరుణ్‌బాయి తదితరులు పాల్గొన్నారు. వారు సమస్యలు పరిష్కరించబడనివరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకటించారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని యర్రబాలెం లో
## మడేలయ్య స్వామికి పూజలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, ఆగస్టు 27;**

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గురువారం రజక కుల ఆరాధ్య దైవం అయిన మడేలయ్య స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్ పై స్వామి వారిని, చిన్న ప్రభను ఉంచి గ్రామంలోని వీధుల్లో ఢీజే ఆర్కెస్ట్రా పాటలతో నృత్యాలు చేస్తూ ఊరేగించారు. ఈ సందర్భంగా పాయసం, పులిహోర నైవేద్యంగా అందించారు.






## సిఎం పర్యటన నేపథ్యంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ రద్దు

**మొగల్తూరు, ఆగస్టు 27 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



నరసాపురం నియోజకవర్గంలో 'ఒక నియోజకవర్గంఒక నెల4 పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా రెండో వారంలో నిర్వహించాల్సిన ప్రత్యేక పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 28న నిర్వహించాల్సిన నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం హెచ్‌సీఎం వీడియో కాన్ఫరెన్స్ (వీసీ), ఇతర ముఖ్యమైన కార్యక్రమాల కారణంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా మొగల్తూరు లో సన్నాహాలు చేసినప్పటికీ నియోజకవర్గ స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రెండుసార్లు పలు కారణాల వల్ల రద్దు చేయబడింది. ఈ విషయాన్ని నరసాపురం ఆర్డీవో, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల, మున్సిపాలిటీ స్థాయి అధికారులకు తెలియజేశారు.

## పల్నాడు జిల్లా కాపు సామాజిక వర్గ అధికార ప్రతినిధిగా
## రవి కుమార్ నియామకం



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి,ఆగస్టు 27 ,**

పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన కాపు సామాజిక వర్గ యువ నాయకుడు జాజుల రవి కుమార్ ను కాపు జేఏసీ పల్నాడు జిల్లా అధికారి ప్రతినిధిగా నియమిస్తూ కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు గురువారం నియమిక పత్రం అందజేశారు.రవి కుమార్ కాపు సామాజిక వర్గానికి చేస్తున్న సేవలను గుర్తించి పల్నాడు జిల్లా అధికారి ప్రతినిధిగా కాపు పొలిటికల్ జేఏసీ అధికార ప్రతినిధిగా నియమించామని తెలిపారు. రవి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవిని అప్పగించిన అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎప్పుడూ కాపు జేఏసీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తానని. కాపు సామాజిక వర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని రవికుమార్ చెప్పారు. పలువురు కాపు సంఘం నాయకులు రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram